# బ్రతుకులో పతనం

గతుకుల కంకరరోడ్డుమీద బస్సు కుదుపులతో నడుస్తోంది. శ్రీనులు ఆలోచనల తలదిమ్మనుంచి తప్పించుకుని, బస్సు వేగంలో వెనుకకు పరుగెత్తే ప్రకృతి పరిసరాలవైపు చూశాడు. చుట్టూ పెరిగిన చెట్లు, లేచిన గుడిసెలు, మేడలుగామారిన పూరిండ్లు ఆ రోడ్డు ఆకారం పూర్తిగా మార్చేశాయి.

శ్రీనులు ఆ గ్రామం విడిచి అప్పుడే పదిహేను సంవత్సరాలు గడిచాయి. ఆ గ్రామం విడిచివెళ్లాక, చదువులు పూర్తి చేసుకోవడం, ఉద్యోగంలో చేరడం, పెండ్లిచేసుకొని సంసారభారం బుజాన్ని వేసుకోవడం అతని జీవితంలో జరిగిన ఘట్టాలు. ఈ ఘట్టాలు అతన్ని అతని జీవితాన్ని పూర్తిగా మార్చేశాయి. “తన జీవితంలోలాగే యీ గ్రామంలోకూడ ఎన్ని అనూహ్యమైన మార్పులో” అనుకున్నాడు శ్రీనులు.

బస్సు ఆగింది ఆ గ్రామం బజారుదగ్గర. మునుపటి బజారుకు ఇప్పటిదానికి చాలా తేడా కనిపించింది. ఎన్నో కొత్త కొట్లు బయలుదేరాయి. ఒక టూరింగు సినీమా లేచింది. రోడ్డు దుమ్ముతో ఎర్రబారిన తడికెలతో రెండు హోటళ్ళు కనిపించాయి. పూర్వం ఆ గ్రామంలో సత్తెమ్మ పెసరట్లు దుకాణం తప్ప మరో తినుబండారపు కొట్టు కనిపించేది కాదు. శ్రీనులు ఆ వూరు వేసంగిసెలవలలో వచ్చినప్పుడల్లా, సత్తెమ్మ దగ్గర పెసరట్లు కొనుక్కునేవాడు. ఆ సత్తెమ్మ ఏం చేస్తోందో అనుకున్నాడు శ్రీనులు, చిన్నప్పుడుతిన్న పెసరట్లు నెమరువేస్తూ.

శ్రీనులు పెద్ద అమ్మమ్మ పల్లమ్మగారు ఆ వూళ్ళో ఉండేది. అమ్మమ్మఅంటే అభిమానంవల్ల, చిన్నప్పుడు, తల్లి చనిపోవడంవల్ల, శ్రీనులు వేసంగిసెలవలకు యీ గ్రామం వచ్చి అమ్మమ్మదగ్గర ఉంటూండేవాడు. పెద్ద అమ్మమ్మగారి యిల్లు జ్ఞాపకం వచ్చింది. నేలకు నాల్గు అడుగులు ఎత్తుగా దించుకుపోయిన చూరుతో ఉన్న ఆ పెంకుటిల్లు, శ్రీనులు పుట్టిన రెండేండ్లకు దొడ్లో నిలిపించిన నీళ్ళ నుయ్యి, దాని చుట్టూ నిత్యమూ గలగలతో కలకలలాడే అరటిచెట్లూ, చిలకలు, కోతులూ ఎప్పుడూ ఎక్కి అల్లరిచేసే ఆ పెద్ద జామిచెట్టు ఒక్కసారి తలలో గిర్రుమన్నాయి. పెద్ద అమ్మమ్మ చనిపోడం, తరువాత మామయ్య యిల్లు అమ్మివేయడం శ్రీనులుకు తెలిసిందే. కాని చిన్ననాటి మరో తీవ్రమైన మమత ఒకటి ప్రేరేపించింది, అతను ఈవూరు తిరిగి రావడానికి.

పెద్ద అమ్మమ్మగారింటిలో సెలవలకు పేరుమటుకున్నా, కాలమంతా చిన్న అమ్మమ్మ గవరమ్మగారింట్లో గడిపేవాడు శ్రీనులు. గౌరి పిన్ని, కృష్ణుడు మామయ్య, అంటే శ్రీనులుకు విపరీతమైన అభిమానం. వాళ్ళతో ఆడుకున్న దూదుంపుల్ల, కోతికొమ్మచ్చి, పరుగుపందాలు, కలిసి చేసిన అల్లరి, ప్రక్కనున్న చెరువుల్లోదిగి ఈతలాడిన కాలింతాలు, తలుచుకుంటూంటే, శ్రీనులుకు ఒళ్ళు పులకరించింది. చిన్నమ్మమ్మ కథలు చెపుతూ రాత్రిళ్ళు ప్రక్కన కూర్చోపెట్టుకుని తినమని పెట్టిన పటికబెల్లం, లవంగాలులో అభిమానంలో కూరిన ఏదో క్రొత్తరుచి కనిపించేది. సంవత్సరానికి కొత్తకాటాకులతో కలకలలాడుతూ మండువేసంగిలో ఎంతో చల్లదనమిచ్చే ఆయిల్లు, దాని దొడ్లో నిత్యమూ విరగకాసే నారింజచెట్టు, ముత్యాలు వెదజల్లినట్లు విరగపూసే మల్లె పందిర, నిత్యమూ కాసే కూరపాదులు, ఒక్కసారి స్మృతిపథంలో పరుగెత్తాయి, శ్రీనులుకు. ఆ గ్రామీణవాతావరణంలో చిన్నతనంలో తాను అనుభవించిన ఆనందానికి, నేడు తాను మహానగరాలలో యిరుకుయిండ్లలో నివసిస్తూ యంత్రంలా పరుగెత్తుతూ నిశ్వాసం విడవడానికి కూడ తీరుబడిలేక పెద్దపెద్దపుల [illegible] ఆనందానికి చాలా వ్యత్యాసం కనిపించింది శ్రీనులుకు. ప్రస్తుత జీవితంతో విసిగి, చిన్ననాటి అమ్మమ్మగారి గ్రామంలో ఒక్కరోజుగడిపినా ఆ ఆనందం పొందవచ్చునన్న ఆశతో శ్రీనులు రైలు దిగి యీదారిపట్టాడు.


పదిహేనుసంవత్సరాల క్రితం, తాను ఆవూరు విడిచి వెళ్లినప్పుడు, గౌరిపిన్నికి పెళ్లి ప్రయత్నాలు, కృష్ణుడు మామయ్యకు కాలేజీ చదువుల ప్రవేశము జరుగుతున్నాయి. యిప్పుడు చిన్న అమ్మమ్మ ఎంతో హాయిగా ఉండి ఉంటుంది అనుకుంటూ శ్రీనులు గబగబా అడుగులు వేశాడు.

వారిలో నడుస్తూంటే, మునుపు పెద్దపెద్దగా కనిపించిన యిండ్లన్నీ, బుజాల క్రిందకు వాలి, ముసలి మాతృహృదయంలా స్వాగతమిచ్చాయి. చుట్టూవస్తూ పోతూన్న జనం అతని సూటువైపు, సూటుకేసువైపు ఎగాదిగా చూశారు. కొందరిని గుర్తుపట్టాడు శ్రీనులు. గవరయ్యగారి అబ్బాయి, దుర్గయ్యగారి కూతురు, వయసువచ్చి మిసమిసలాడుతున్నారు. పిచ్చయ్యగారి తల్లి, నాగేశం తండ్రి, తెల్లనెంట్రుకలు, చప్పిదవడలు వచ్చి, పూర్తిగా మారిపోయారు.

పెద్ద అమ్మమ్మగారి యింటిదగ్గరకు వచ్చాడు శ్రీనులు. అక్కడ పెంకుటిల్లు స్థానంలో ఒక పెద్ద గచ్చు మేడ కనిపించింది. దొడ్డిలో మొక్కల జాడ ఎక్కడా కనిపించలేదు. శ్రీనులు ఒక్కసారినిశ్వాసం విడిచాడు; తరతరాల తన స్థానం పరాక్రాంతం అయిపోయిందని.

అక్కడనుంచి గవరమ్మగారి యింటికి రెండు ఫర్లాంగులు నడవాలి, చెరువుగట్టు వైపు. చెరువుగట్టుమీద, మహాభూతాల్లా పెరిగిన రావిచెట్లనుంచి రివ్వున వీచేగాలి ముఖానకొట్టింది. ఆ చెరువుగట్టు వెనకాలనే గవరమ్మగారి యిల్లు ఉండాలి.

గవరమ్మ అమ్మమ్మను కలుసుకుందామనే ఆత్రంతో రోడ్డుమలుపు గబగబా తిరిగాడు శ్రీనులు. మొండిగోడలు, ముళ్ళచెట్లు, ఆకులులేని కొమ్మలతో నిటారుగా పెరిగి ఒంటరిగా నిలుచున్న నారింజచెట్టు



**చర్మం ముడతలుబడి వేళ్లాడే జబ్బలతో, [illegible] కళ్ళతోటి నల్లగా మాడిపోయి భారమైన ముఖంతో చాదస్తంగా ఎత్తి ఎత్తి అడుగులు వేసుకుంటూ వచ్చింది ఆవిడ.**

కనిపించాయి ఆ స్థానంలో. శైనులు నిలువునా నివ్వెరపోయాడు. గవరమ్మ అమ్మమ్మ పిల్లలు ఏమయ్యారు! ఆ శిథిల భూభాగం వెనకాల ఎంతో విపులమైన విషాద చరిత్ర కాలప్రవాహంలో పూడ్చుకుపోయినట్లు కనిపించింది శైనులుకు.

బొమ్మలా నిలబడిపోయిన శైనులు విచిత్రంగా తోచాడు, ప్రక్కన పోతూన్న ఒక ముసలాయనకు.

"ఎవరు నాయనా నువ్వు?"

శైనులు శరీరంలో కదలిక కలిగింది. తెల్లబడిన కనుబొమలు, మాసిపోయిన గడ్డం, చిన్న పిలక, వంగిన నడుముతో ఒక ముసలాయన ఎదురుగా కనిపించాడు.

"నేను బొంబాయినుంచి వచ్చానండి" అన్నాడు శైనులు.

"ఎవరికోసం?"

"నేను వల్లమ్మగారి మనుమణ్ణి" అన్నాడు శైనులు తానెవరో తెలియజేసుకుందామని.

"అయితే కూతురు కొడుకువా, కొడుకు కొడుకువా" అన్నారు చాదస్తంగా ఆ ముసలాయన.

"కూతురు కొడుకునండి. నా పేరు శైనులు."

"అల్లాగటోయి! ... ఊహు! అయితే నువ్వు యిప్పుడు ఎక్కడ ఉంటున్నట్టు" అన్నాడు ఆయన ఒక్కపట్టు ముక్కుపొడుం పట్టి వేళ్ళు ఝాడిస్తూ.

"నేను ప్రస్తుతం బొంబాయిలో ఉంటున్నానండి. అక్కడ నాకు ఉద్యోగం. మావాళ్ళని చూదామని యీ ప్రాంతాలకు వస్తూ, మా చిన్న అమ్మమ్మనుకూడా చూద్దామని యీవూరు వచ్చాను."

"పాపం!" అన్నాడు ఆ ముసలాయన. తన్ను చూచి ఒక్క సానుభూతి పదం వదిలేటప్పటికి శైనులు అనుకున్నాడు గవరమ్మగారు గతించిందేమో అని. తాను ఆ గ్రామంనుంచి వెళ్ళేటప్పటికి అవిడకు అరవై సంవత్సరాలు ఉండేవి. చావులనేవి చెప్పి వస్తుందా! అనుకున్నాడు శైనులు.

అయినా చావు సంగతి తలుచుకోడమెందుకని "యిప్పుడు గవరమ్మగారు యీ వూళ్లోనేరా" అన్నాడు శైనులు.

"యీ వూళ్ళోనే వుంది నాయినా!"

శైనులు మనస్సు కుదుటపడింది, అమ్మమ్మ ఏ పరిస్థితిలో ఉన్నా చూడడానికి అవకాశం ఉందికదా అని. ఇంతకీ తన విషయాలన్నీ సేకరిస్తున్న ఆ ముసలాయనే ఎవరో శైనులు యింకా గుర్తుపట్టలేకపోయాడు. ఆయన సంగతులు తెలుసుకుందామని "తమరి పేరు చెప్పారు కాదు" అన్నాడు వినయంగా.

"నా పేరు భీమన్న, యింకా గుర్తుపట్టలేదటోయి" అన్నాడాయన. గవరమ్మగారి

# ★ బ్రతుకుల పతనం ★

యింటిప్రక్క పెంకుటింట్లో అరుగుమీద కూర్చుని నిత్యమూ రామనామ-చింతనము చేసుకుంటూ, వచ్చే వెళ్ళే పిల్లకాయలకు అప్పుడప్పుడు ముక్కు పొడుం యిస్తూ, తెల్లవారగట్ల ప్రశాంత వాతావరణం గింగురుమనేటట్లు పాటలుపద్యాలుపాడే భీమన్న గారు జ్ఞాపకం వచ్చాడు. భీమన్న గారి దగ్గర చైనులు హాస్యానికిచాలాసార్లుపొడుం తీసుకుని, ఆయన ముఖం మీద గట్టిగా తుమ్మి, ఆయన వేసిన చీవాట్లు బుజాన్న వేసుకుని "భీమన్న తాత ముక్కుపొడుం ఘాటు ఎక్కువ" అంటూ అల్లరిచేస్తుంటే, "సిసింద్రి వెధవలు! యీసారి ముక్కుపొడికి రండి చెవడాలు ఎక్కతీస్తాను" అని అరిచే కేకలు చైనులుకు జ్ఞాపకం వచ్చాయి.

"భీమన్న తాతా బాగున్నారా!" అంటూ చేతులు జోడించి నమస్కరించాడు చైనులు. చిన్నతనంనాటి మమత తనలో ఉప్పొంగింది. భీమన్న తాత రామస్మరణ చైనులు ఒళ్ళు పులకరింపచేసేది. ఎంత అల్లరి చేసినా ఆయనముందు, ఆయనంటే హృదయంలో ఎప్పుడూ గౌరవముండేది చైనులుకు.

"అయితే భీమన్న తాతా, చిన్న అమ్మమ్మ యిల్లు ఇలా అయిపోయిందేం" అన్నాడు చైనులు. తన వంశంలోని ఒక ముసలి మాతృదేవత చివరి దినాలలో ఏ కష్టాలు పడిందో అనే ఆవేదనతో.

"అదంతా పెద్దచరిత్ర బాబూ! ఎవరి యోగం ఎలా ఉందో ఏం చెప్పగలం! అగ్రహారాలకు అవిరళంగా అన్నదానం చేసిన గవరమ్మగారికి యిటువంటి గతి పడుతుందని ఎప్పుడూ అనుకోలేదు. పెట్టి పెంచిన ఊరనే ముష్టిఅడుక్కునే గతి పట్టింది ఆవిడకు!"

చైనులుకు ఎంతో దుఃఖం, ఆగ్రహం వచ్చాయి, తన బంధువులకు యీవిషయం తెలిసే ఊరుకున్నారా ఏమి చేయకుండా, అని. అయినా యీసంగతి తన కెందుకు యింతకాలం ఎవరూ చెప్పలేదా అని బాధ కలిగింది. అదేకాక తానా విషయం తలపెట్టనికే. ఊపిరాడని నగర జీవితంలో, ముంచుకు వచ్చిపడే సంసారబాధ్యతలలో నిజంగా చైనులు గవరమ్మ అమ్మమ్మని గూర్చి ఎక్కువ ఆలోచించలేదు. యీనాడు ఆవిడను చూద్దామని అభిమానంతో యిక్కడకు రావడం, ఆమెసంగతి తెలుసుకోవడం జరిగింది.

చైనులు మనోవ్యథకు ఉపశమనంగా "యీప్రక్కనున్న గుడివీధిలో పేకేటి వారింట్లో ఒక చిన్న పాకలో ఉంటూంది ఆవిడ" అన్నాడు భీమన్న తాత.

చైనులుకు యింక అక్కడ నుంచో బుద్ధి పుట్టలేదు. ఆమె జీవితచరిత్ర వినడంకన్న ఆవిడను చూడాలనే ఆత్రం ఎక్కువైంది. పేకేటి వారి యింటివైపు నడిచాడు, తాతకు దణ్ణంపెట్టి మళ్లీ కలుసుకుంటాననంటూ.

వీధిలో నుంచున్న ఒక కుర్రవాణ్ణి ప్రశ్నించాడు చైనులు "గవరమ్మ గారు యిక్కడ ఉంటూందా" అని.

కుర్రవాడు చైనులును లోపలకు తీసుకు వెళ్ళాడు. ముందువాలోగిలి దాటి దొడ్లో పాకలో ప్రవేశించాడు. ఒక ముప్ఫైఏండ్ల ముత్తైదువును పిలిచి ఆకుర్రవాడు అరిచాడు.

"పిన్నీ మీయింటికి ఎవరో వచ్చారు."

ఆ ముత్తైదువ చైనులు వైపు నిర్ఘాంతపోయి చూసింది. అతని సూటు, హేటూ చూసి ఆమె చైనులును గుర్తుపట్టలేకపోయింది. మరుపు తెరలోంచి చిన్నతనం నాటిముఖం ఒకటి జ్ఞాపకం వచ్చింది చైనులుకు.

"గౌరి పిన్నీ!" అన్నాడు చైనులు ఆనందంతో.

"నువ్వా! చైనులూ!" ఆమె కంఠం తియ్యతనంలోంచి అభిమానం తొణికిసలాడింది.

"రా! రా! లోపలికి రా! చైనులూ!" అంటూ ఆమె గబగబా ఇంట్లోకి అడుగులు వేసింది. ఆమె చూపించిన యీతాకుల చాపమీద కూర్చున్నాడు చైనులు, సూటుకేసు ప్రక్కన పెట్టుకుని, కోటు విప్పుకుంటూ.

ఆ తాటాకుల పాకలో రెండే గదులున్నాయి. మొదటిగదిలో ఒక యీతాకుల చాప, ఒక ముక్కాలిపీట, ఒక పాత ట్రంకుపెట్టి తప్ప, గది అంతా శూన్యంగా ఉంది. పాకమీద తాటాకులు ఎగిరిపోయి చిందరవందరగా ఉన్నాయి. పాక కప్పులోని కన్నాల్లోంచి దూసుకువచ్చే సూర్యకిరణాలు ఎండసున్నలు నేలమీద వాలి, చిల్లులు పడిన ఆ వంశజీవితం స్ఫురణకు తెస్తున్నాయి.

"ఎక్కడనుంచి చైనులూ వస్తూంటా!" అంది గౌరి చుట్టూఉన్న నిశ్శబ్దాన్ని బలవంతంగా ఛేదిస్తూ.

"బొంబాయినుంచి" అన్నాడు చైనులు.

"అవును, విన్నాను, నువ్వు బొంబాయిలో వుంటున్నావనీ, ఐదువందల రూపాయల ఉద్యోగం అయిందని" చిన్ననాటి మమతల ఉద్రేకంలో వేగంగా ఆమెగుండె కొట్టుకుంది. యింక ఆమెకు ఏమనాలో తోచలేదు.

"అంతా క్షేమమా...అభిమానం ఉంది కనుక చూడడానికి వచ్చావు" అంటూ ఆమె కృతజ్ఞత వెళ్ళబుచ్చుకుంది.

చైనులు తిరుగు సమాచార ప్రశ్నలువేసే మర్యాద తనపై పడినట్లు గ్రహించాడు.

"అమ్మమ్మ ఏదీ!" అన్నాడు చైనులు. గౌరి ముఖం వివర్ణమయింది. కొంగు ముఖాన్ని కప్పుకుని వెక్కివెక్కి ఏడ్వసాగింది. చైనులుకు ఆమె హృదయంలో బాధ అర్థమయింది. తల్లి దురవస్థకు విచారిస్తూందనుకున్నాడు.

"జరిగినదానికి విచారిస్తే ప్రయోజనం ఏముంది." అన్నాడు చైనులు తెచ్చుకున్న వేదాంతం బోధిస్తూ.

"మా బ్రతుకులు ఇలా మారిపోతాయని కలలో కూడ అనుకోలేదు." అంటూ గౌరి ఆపుకోలేని బాధతో గట్టిగా ఏడ్వసాగింది.

"మా బ్రతుకులు" అన్న మాటలో గౌరి జీవితంకూడ కలిసిఉన్నట్లు చైనులు గ్రహించాడు. దురవస్థలోఉన్న తల్లిదగ్గిరే జీవితం వెళ్ళబుచ్చుకుంటున్న గౌరి ఎట్టి ఆపత్తులో ఉందో అంతవరకూ చైనులు గ్రహించుకోలేకపోయాడు. మునుపు గౌరితో ఆడుకుందుకు కలుసుకున్న రోజులకు ఈనాటి రోజులకు ఎంతో వ్యత్యాసం కనిపించింది.

"అమ్మ ఆస్థిఅంతా పోయింది. యిల్లు కూడా వేలం వేసేశారు. కట్టుగుడ్డలతో బయటికి వచ్చి యీ గ్రామంలో వాళ్ళ కరుణతో జీవితాలు వెళ్లబోసుకుంటున్నాము" అంది గౌరి.

జరిగిన సంగతి ఏమీ అర్థంకాలేదు చైనులుకు. ఆమె నోటినుంచే సంగతులు అడుగుతే, వారి బాధలగాయాలు, బలవంతాన రేపినట్లవుతుందని, చైనులు ప్రసంగం మార్చబోయాడు.

"ముందు కాళ్ళు కడుక్కో...మా బాధలు ఎప్పుడూ ఉన్నవే!" అంటూ గౌరే మొదట ప్రసంగం మార్చి నీళ్లు తెచ్చి యిచ్చింది. కాళ్ళుచేతులు కడుక్కుని, సూటుకేసులోని తువ్వాలు తీసుకుని తుడుచుకున్నాడు చైనులు.

అప్పటికే పన్నెండుగంటలయింది. ఎండ మిటమిటలాడుతూ ఉంది. గౌరి పేకేటి వారి ముందువాలోగిలిలోకి గబగబ పరుగెత్తింది.

చైనులుకు కొంచెం అనుమానం కలిగింది. ఆ పాకలోని వంటిల్లు చూశాడు. రెండు కట్టెలు, కాలికుండలు కనిపించాయి. చైనులుకు అర్థమయింది, గౌరి పేకేటివారింట్లోకి ఎందుకు వెళ్ళిందో. పాపం! రోజూ వీరి స్థితి

యింతే కాబోలు! అనుకుంటూ మమతలు కదిలించిన రెండు కన్నీటిముక్కలు విడిచాడు.

పల్లమ్మగారి మనుమడు చైనులు వచ్చాడని తెలిసింది, ఆ యింటి కాంతమ్మగారికి. చైనులుకు వంట చేదామని గౌరి, బియ్యం అప్పుకు వెడితే తెలిసింది అతను వచ్చినటు. మర్యాదల కోసం కాకపోయినా, చైనులు పెద్దఉద్యోగస్తుడని తెలిసి, ఒక పూట భోజనం పెడితే ముందు ఎందుకైనా ఉపయోగం ఉంటుందనుకుంది ఆవిడ.

"అయితే చైనులూ! ఎప్పుడు వచ్చావోయి!...చిన్నప్పుడు మా నానిగాడిలా ఉన్నప్పుడు చూశాను. ఎంత మారిపోయావో. రావోయి! మాయింట్లో భోజనం చేద్దువుగాని యీరోజుకు..పాపం! మీ చిన్న అమ్మమ్మ గతి యిలా అవుతుందనుకోలేదు కలలోకూడా." అంటూ వలవలాపోస్తూ, కన్నీళ్లు కారుస్తున్నట్లు చీరతో తుడుచుకుంది.

గౌరి పాలిపోయినముఖంతో చైనులు వైపు చూసి, తలదించుకుంది. చైనులుకు ఏమనాలో అర్థం కాక భోజనంచేస్తానని ఒప్పుకున్నాడు. కాంతమ్మగారు తొందర పెట్టింది భోజనానికి లెమ్మని. చైనులు వెళ్ళి భోజనం ముగించుకు వచ్చాడు.

"ఇంకా అమ్మమ్మ రాలేదా!" అంటూ చైనులు ఈ తాకుల చాపమీద వేసిన పాత తరగడా సర్దుకుంటూ అడిగాడు.

ఇంతలోకే "ఒసే గౌరీ! గౌరీ! ఈ మూటలు అందుకో! ఈ గుమ్మడికాయ ఎంతబరువో......

ఇదిగో గౌరీ!" అంటూ పాకగుమ్మం లోంచి గట్టిగా కేకవినిపించింది. చైనులు లేచి కూర్చున్నాడు. చర్మం ముడతలుపడి వేళ్ళాడే జబ్బలతో, కావిరంగు నైనుపంచ కట్టిన కప్పుకుని, నల్లగా మాడిపోయి భారమైన ముఖంతో, చాదస్తంగా ఎత్తి ఎత్తి అడుగులువేసుకుంటూ వచ్చింది ఆవిడ. చైనులుకు అర్థమయింది, ఎంతో ఆత్రంతో చూడాలని కుతూహల పడుతూన్న చిన్న అమ్మమ్మ ఎదురుగా ఉన్నట్లు.

గౌరి వెళ్ళి తల్లి తెచ్చిన మూటలు లోపల పెట్టింది. "అమ్మా! చైనులు వచ్చాడే!" అంటూ గట్టిగా అరిచింది. ఆ అరుపు పద్ధతి నుంచి, గవరమ్మగారికి విపరీతమైన చెముడు వచ్చి ఉంటుందని గ్రహించాడు చైనులు.

"ఎవరే! శేషా..."

"కాదు, చైనులు...పల్లమ్మ దొడ్డ మనుమడు!" అంటూ రెట్టించి అరిచింది గౌరి.

"వాడా...వాడా..యిక్కడికి ఎప్పుడు వచ్చాడు ..బొంబాయిలో కదూ ఉంటూంట...ఏడీ ఏడీ" అంటూ కళ్ళు అప్పళించుకుంటూ వెఱ్ఱి ఆనందంతో నవ్వుతూ చైనులు దగ్గరగా చేరి, కూర్చుని ఒళ్ళు నిమిరింది. "నాయనా అభిమానం ఉంది కనుక చూడ్డానికి వచ్చావు...ఎంతమందినాయనా పిల్లలు?... అంతా కులాసాగా ఉన్నారా!..." అంటూ తన సంగతులు విస్మరించి కుశలప్రశ్నలు వేసింది.

"అంతా క్షేమమే అమ్మమ్మా" అన్నాడు చైనులు.

"ఎప్పుడొచ్చావు యిక్కడికి."

"బొంబాయినుంచి నిన్నగా యిదే రావడం. వెంకన్న మామయ్యగారింటికి వెడుతూ మిమ్మల్ని చూదామని యిలా వచ్చాను."

"నిన్ను ఎంతో కాలంనించి చూడాలనుకుంటున్నాను. యిన్నాళ్ళకు కనిపించావు...మునుపటిలా నిన్ను ఆదరిద్దామన్నా నా బ్రతుకు ఇలా అధ్వాన్నమయిపోయింది. కొడుకు పూర్తిగా మమ్మల్ని మరచిపోయాడు...అల్లుడు ఎక్కడికో వెళ్ళిపోయాడు...పెద్దకోడలు ఆస్తి దోచుకుపోయింది...నా బ్రతుకు కుక్కలపాలైపోయింది...ఆడదాన్ని నాయనా అందరూ మోసంచేసేవాళ్లే లోకువచేసి..ఏం చేస్తాం కర్మం!" అంటూ దుమ్ముధూళితో మాసిపోయిన కొంగుతో కన్నీటి బాధల మలినం తుడుచుకుంది.

అలవాటైన మర్యాదలు మరిచిపోలేక "భోంచేద్దువుకాని, ఒక్కక్షణం ఉండు. బియ్యంకూరలు తెచ్చాను యిప్పుడే" అంది గవరమ్మగారు. గౌరి చెప్పింది చైనులు ఈపూటకు కాంతమ్మగారి యింట్లో భోంచేశాడని.

"సరే ఏంచేస్తాం! మన కర్మ యిలా కాలిపోయాక...పట్టెడన్నం వండి పెట్టలేకపోయాం, యింటికిరాగానే."

"ఫరవాలేదు అమ్మమ్మా! అలా బాధపడకు, ముందు నువ్వు స్నానంచేసి భోజనం చెయ్యి" అన్నాడు చైనులు, పన్నెండు గంటలు దాటినా వారిద్దరూ యింకా భోజనాలైనా చేయలేదని.

గవరమ్మగారి గతి యిలా మారడానికి మూలసూత్రాలు రెండు మాటల్లో చెప్పుకుంది ఆవిడ! కృష్ణుడు కన్నతల్లిని అంత దారుణంగా చూస్తున్నాడా! తల్లిమాటే అక్కరలేదా! బహుశా పెళ్ళాం గయ్యాళేమో! అత్తగారి పొడకిటక, యీవిడకు చాకిరీ చేయడం తప్పించుకు పోవచ్చుని యిలా బాధలు పెడుతున్నాడేమో," అని పరిపరి విధాల బాధపడ్డాడు చైనులు.

* * *

చైనులు ఆలోచనల తలదిమ్ములో, భోజనం బరువులో ఒకకునుకుతీసి లేచాడు. గవరమ్మగారు, గౌరికూడ భోజనం ముగించుకు వచ్చారు.

చైనులుకు సంగతులు తెలుసుకోవాలనే కుతూహలం ఎక్కువైంది.

"అయితే గౌరి పిన్నీ! కృష్ణుడు ఎక్కడున్నట్లు?"

"నువ్వు యీ వూరువిడిచివెళ్ళిపోయాక కృష్ణుడు మద్రాసు వెళ్ళేడు పైచదువుల కోసం. కృష్ణుడు గొప్పవాడవ్వాలనీ, పట్నం పంపిస్తే తెలివి తేటలు, ప్రపంచ జ్ఞానం కలుగుతుందని అమ్మ బలవంతపెట్టి మద్రాసు పంపింది. మద్రాసులో యింజనీరింగు పరీక్ష ఫస్టుక్లాసులో ప్యాసయ్యాడు...అమ్మ మురిసిపోయింది...కాని అప్పటికే వాడి నడతలో చాలామార్పు కనిపించింది. మాతో మునుపటిచనువు, అభిమానం వదలుకున్నాడు. ఒంటిరిగాకూర్చుని ఏవోపుస్తకాలు చదువుకుంటూండే వాడు. ఇంటి విషయాలు అసలు పట్టించుకునే వాడు కాదు. ఇంజనీరింగు పరీక్ష ప్యాసయ్యాక యింగ్లండు వెళ్ళి యింకా పెద్దచదువులు చదువుతానన్నాడు. ఏదో ఉద్యోగం చూసుకో మంది అమ్మ, కాని వాడు వినలేదు. తప్పని సరిగా పంపించింది అమ్మ అన్నయ్యను ఇంగ్లండుకు. నాలుగేళ్లదాకా అక్కడ చదువుతున్నాడు. రెండేండ్లు అప్పుడప్పుడు డబ్బు అందినట్లు ఉత్తరాలు వ్రాస్తూవుండేవాడు. తరువాత ఒకరోజు ఉత్తరం వ్రాశాడు. తాను అక్కడ పెళ్ళిచేసుకున్నానని, అక్కడి నుంచి అమెరికా వెళ్ళిపోతున్నానని...యింక తన గురించి ఏవిధమైన ప్రసక్తి పెట్టుకోవద్దనీ, తిరిగి ఇంటికి వచ్చే వుద్దేశ్యం యింక లేదనీ వ్రాశాడు...అది మొదలు అమ్మ నిర్ఘాంతపోయి సందేలు బాధపడుతుంది. అంతే, ఆమెకు మనస్సు స్థిరంలేదు అప్పటి నుంచి..." అని చెప్పింది కృష్ణుడిచరిత్ర.

"వాడుకు తిరిగివస్తా డనుకున్నాను... రాలేదు. ఎప్పటికైనా వస్తాడు. ఈ ఆస్తి తిరిగి సంపాదించుకుంటాడు. అందుకే ఇంకా ఇలా బ్రతికిఉన్నాను" అంటూ మెల్లిగా ఒకవార కూర్చుని గవరమ్మగారు దుఃఖపడుతూ అంది, గౌరి, చైనులు మాట్లాడుతున్న విషయాలు వినబడకపోయినా.

చైనులు, వింటున్నట్టు గవరమ్మగారి మాటలకు "అలాగా" అన్నాడు.

"కృష్ణుడు ఇంకా తిరిగిరాలేదన్నమాట!" అన్నాడు చైనులు గౌరితో.

"లేదు. ఇప్పటికి అప్పుడే పదకొండు సంవత్సరాలు గడిచిపోయాయి. ఎక్క

# ★ బ్రతుకుల పతనం ★

డున్నాడో కూడ తెలియదు. ఉత్తరాలైనా లేవు."

చైనులు విషాదంతో ఒక్క నిట్టూర్పు విడిచాడు.

"మరి..." చైనులు అనకుండానే గౌరి అందుకుంది.

"తరువాత నా బ్రతుకు నాశనమైంది" గద్గదికతో కంఠం వణికి బాధపడింది.

చైనులు చలనంలేకుండా ఆమెను చూస్తూ కూర్చున్నాడు.

"యీ ఇంటి కాంతమ్మగారి భర్త నాకొక సంబంధం తీసుకువచ్చారు. అమ్మ ఆ సంబంధంచూసి ఒప్పుకుంది. నాకు పెళ్ళయింది. ఆ సమయంలోనే అన్నయ్య జాబు వచ్చింది, యింగ్లండునుంచి. దానితో అమ్మ బేజారుఎత్తి అల్లుడిని యింట్లో ఉంచమంది, ఒక మొగ ఆసరా ఉంటుందనే వుద్దేశ్యంతో. ఆయన ఇంట్లో డబ్బంతా పేకాటకు ముండలకు ఖర్చు పెట్టవాడు. అల్లుడిని కాదనలేక, పెత్తనం యిచ్చేసి, అమ్మ ఊరుకుంది కృష్ణుడిమీద బెంగపెట్టుకుని.

ఒకరోజు అమ్మకు కోపంవచ్చి, 'నీప్రవర్తన బాగులేదు." అని కేకలేసింది...... మర్నాడు మధ్యాహ్నం భోంచేసి ఊళ్లోకు తున్నానన్నారు...అంతే - ఆయన తిరిగి రాలేదు. ఇప్పటికి ఏడేళ్ళు గడిచాయి." అంటూ గౌరి ముఖం ప్రక్కకు తిప్పుకుని వలవల ఏడ్చింది.

"ఊరుకో గౌరి!" అన్నాడు చైనులు ఆమెబాధ చూడలేక.

"అల్లుడు వస్తాడు...కొడుకు వస్తాడు.. కొన్నాళ్ళు ఓపిక పట్టాలి, ఏంచేస్తాను... నేనా ముసలిదాన్నయి పోయాను...దాని కర్మం అలా కాలింది. ఆ పుట్టిన గ్రుడ్డుకోసం......దాని కోసం యిలా బ్రతుకుతున్నాను." అనిగవరమ్మగారు అంటూంటే మసకబారిన కళ్ళల్లో ఆ ముసలిహృదయం క్షోభ కనిపించింది చైనులుకు.

"ఆపుట్టిన గ్రుడ్డుకోసం" అంటుందేమిటి అమ్మమ్మ అన్నాడు చైనులు.

"అవును. నా కొక కొడుకు. వాడు బళ్ళోకివెళ్ళాడు. వచ్చేవేళయింది" కొడుకు సంగతి మాట్లాడుతుంటే కొంచెం దుఃఖం ఆమెకు ఉపశమిల్లినది.

"కొడుకు రానందుకు, అల్లుడు లేచి పోయినందుకు, మనోవ్యథలో అమ్మ కృంగి కృశించిపోయింది. అందులో ముసలితనం ఆమె జవసత్వాలు పీల్చేసింది...అమ్మకు చాదస్తం ఎక్కువై పోయింది. తనగోడవ తనదే కాని ఒకరి విషయాలు వినిపించుకునేదికాదు. తన మనోవ్యథలగురించి అందరితో ఏకరువు పెట్టేది."

"నాకర్మ యిలా కాలిపోయిందిరా చైనులు...అల్లుడు, కొడుకు యింకావస్తారనే ఆశతో బ్రతుకుతున్నాను." అంది గవరమ్మగారు వాళ్ళమాటల మధ్యలో.

"మా పెద్దన్నయ్య నువ్వుండగానే చనిపోయాడుగా. మా వదినె తనకు మనువర్తి యిమ్మని అడిగింది. మా అమ్మ తన మనోవ్యథలతో వదినె సంగతి లెక్కచేయలేదు. అందులో కృష్ణుడి చదువువల్ల, ఆయన పేకాటవల్ల ఎంతో ఆస్తి తగులడిపోయింది. మిగిలినది పంచిపెట్టేస్తే నాకు ఏమీ ఉండదని అమ్మ వదినెకు మనువర్తి యివ్వనంది... మా వదినెకు కోపంవచ్చి దావా వేసింది... మిగతా ఆస్తి కోర్టు ఖర్చులకు సరిపోయింది. అవకాశం దొరికినవారల్లా, యీవిడ దావా విషయాలు చూసిపెడతామని అంకిందల్లా తినేశారు... చివరకు మా వదినె గెలిచింది కోర్టులో. ఆవిడ మనువర్తికి ఆస్తిపోగా మిగిలిన మా యిల్లు ఒక్కటి వేలం వేశారు. ఈ కాంతమ్మగారి భర్త కొనుక్కున్నాడు ఆ యిల్లు. అమ్మ వూళ్ళో నలుగురి దగ్గరకు వెళ్లి బియ్యం కూరలు అడిగి తెస్తూంటుంది. మన బంధువు లెవరైనా యీ వూరువస్తే వాళ్ళకు తోచిన డబ్బుయిచ్చి వెడుతున్నారు. దానితోటే కాలక్షేపం...మాకు యిల్లుకూడ లేకపోవడంవల్ల ఈ కాంతమ్మగారు దయతలిచి తమ దొడ్లో యీ దూళ్ళపాకలో ఉండమని ఆదరించింది." అంటూ బరువైన నిట్టూర్పులతో నీరసిల్లిన గొంతుతో ముగించింది గౌరి.

చైనులు అనుకున్నాడు, ప్రత్యేకం వీళ్ల కష్టాలు వినడానికే తనీవూరు వచ్చినట్లుందని.

"అమ్మా! అమ్మా...ఈవేళ మేష్టారు బహుమతి యిచ్చారే! ఇంగ్లీషులో ఫస్టు మార్కు వచ్చింది నాకు" అంటూ పుస్తకాల సంచీ బుజాన్ని వేసుకున్న కుర్రాడొకడు గబగబా వచ్చి గౌరి ఒళ్ళో దూరాడు. కుర్రవాణ్ణి చేరదీసి తొడమీద కూర్చోపెట్టుకుని ముద్దుపెట్టుకుంది గౌరి.

తన కంగారు పరుగుచూసి చైనులు నవ్వుతూంటే ఆ కుర్రాడికి సిగ్గువేసింది.

"ఎవరే అమ్మా!" అన్నాడు నసుగుతూ కుర్రాడు.

"చైనులు అన్నయ్య" అంది నవ్వుతూ గౌరి.

"అంటె..." అన్నాడు ఆ కుర్రాడు తల్లికేసి నవ్వుతూ చూస్తూ.

"మీ అమ్మమ్మకు ఒక అక్క ఉండేది. ఆ అక్కకు మనుమడు. నీకు అన్నయ్య అవుతాడు" అంది గౌరి.

"ఆఁ..." అంటూ పకపకా నవ్వాడు కుర్రాడు ఏదో అర్థమయినట్లు, వరుస అర్థం కాకపోయినా.

"పేరు?" చైనులు అడిగాడు గౌరిని.

"వేణు"

వేణువచ్చి చైనులు సూటుకేసు ప్రక్క కూర్చున్నాడు. ఎనిమిదేండ్ల కుర్రాడు. సన్నగా పీలగా ఉన్నాడు, పోషణలేక. ముఖంలో కళ్ళలో ఏదో విచిత్రమైన కాంతి, అందం కనిపించేయి చైనులుకు. వేణునవ్వులో ఏవో మధురస్వరాలు పలికాయి. చైనులు కుర్రవాణ్ణిచూసి మురిసిపోయాడు.

"నీకేం కావాలి. వేణూ—"చైనులు అడిగాడు.

"ఏమక్కర్లేదు" అన్నాడు వేణు.

"మనిద్దరం అలా బజారులోకి వెడదాంలే" అన్నాడు చైనులు. బజారంటే వేణుకు సంతోషం వచ్చి లేచినుంచున్నాడు.

చైనులు వేణును తీసుకుని బజారువెళ్ళి, కాస్త కాఫీ త్రాగి, నలుగురు పాత స్నేహితులతో పరిచయంచేసుకుని, చెరువుగట్టుకు వెళ్ళివద్దామని వెళ్లాడు.

ప్రొద్దున్న బస్సు దిగుతూంటే బజారులో కనిపించిన తడికెల హోటలు దగ్గరికి వెళ్లాడు. లోపల రెండు బెంచీలు, ఈగలు ముసురుతూ నల్లగా మాగిపోయిన మేజా బల్లలు కనిపించాయి. అక్కడున్న కాఫీ హోటళ్లు రెండూ అలాగే ఉండడంవల్ల తప్పనిసరిగా అందులోకి వెళ్ళాడు చైనులు.

"కాఫీ త్రాగుతావా! వేణూ" అన్నాడు చైనులు.

"చిన్నప్పుడు త్రాగేవాణ్ణి...యిప్పుడు లేదు" అన్నాడు వేణు అదో విధంగా నొచ్చుకుంటూ. లోలోపల వేణు మాటలు జాలికలిగించాయి చైనులుకు.

ఆ హోటల్లో ఒకడే ఫలహారాలు, కాఫీ యిస్తున్నాడు వచ్చిన జనానికి. యజమాని, నౌకరు అతనేలా కనిపించేను. మిఠాయి, కారం, కాఫీ తెమ్మనిచెప్పాడు చైనులు అతనికి.

ఫలహారాలు టేబిలుమీదకు వచ్చాయి. చైనులు కాఫీహోటలు యజమానిని బాగా చూసినట్లుంది. కాని పేరు జ్ఞాపకంరాలేదు.

"తమ పేరు" అన్నాడు చైనులు.

"వెంకటరావు."

"జిడ్డువారి..." అని చైనులు అనకుండానే 'అవును' అన్నాడు అతను.

చైనులుకు ఆశ్చర్యం వేసింది. జిడ్డువారి వంశం, ఆ వూళ్ళో జమీందారు కుటుంబం. అతని తల్లికి ఏడువారాల నగలుండేవని చైనులు విన్నాడు. వాళ్ళ యింట్లో జరిగిన అన్న సంతర్పణలకు వెళ్ళి ఎన్నో సార్లు భోంచేశాడు. చైనులు.

"మరి యీపరిస్థితి..." అన్నాడు చైనులు వ్యగ్యంగా.

"కర్మ!" అని నిట్టూర్చాడు వెంకటరావు. "మాతల్లి తండ్రులు దానధర్మాలు బాగాచేసి పుణ్యం ఆర్జించుకుని, మాకు చిప్పాకర్రా చేతికిచ్చారు. మా అన్నయ్య నీళ్లుమోసీ నేను హోటలు పెట్టుకునీ బ్రతుకుతున్నాం. పుణ్యంకోసమే అంతా దానధర్మాలు చేయవలసివస్తే, పిల్లల్ని పుట్టించి యిలా దరిద్రదేవతకు అప్ప చెబితేపాపం కాదు కాబోలు!" అంటూ గుండెల్లోని బాధ ఒక్కసారి వెళ్ళగక్కాడు, చైనులు ఎవరో తెలియకుండానే. తరువాత చెప్పకున్నాడు చైనులు తాను పల్లమ్మగారి మనుమడనని, గవరమ్మ గారిని చూడడానికి వచ్చాననని.

"మేం చితికినకుటుంబాలం..." అంటూ నీరసంలో మూల్గాడు వెంకటరావు.

ఫలహారాలు ముగించుకుని చెరువుగట్టున గచ్చు అరుగులపై చల్లగాలికివచ్చి కూర్చున్నాడు చైనులు. చెరువుగట్టుకువచ్చే వెళ్ళేజనం చైనులు భోగట్టా కనుక్కున్నారు. గిరజాలజుట్టు పెంచి పొతకలా ఊరిన రంగడు, మీసాలు మెలివేసి దృఢకాయుడై కొడీల్లామారిన సుబ్బారాయుడు, పాతికేళ్ళువచ్చినా ఆడ లక్షణాల చేష్టలు విడువని నారాయణ, చిన్ననాటిస్నేహం పురస్కరించుకొని పలకరించారు. కబుర్లు ముగిసేసరికి చీకటిపడింది. చైనులు వేణుతో యింటికి వచ్చేశాడు.

రాత్రిభోంచేస్తూంటే గౌరి పలకరించింది.

"నీ భార్యను యిప్పటివరకు మాకు చూపించేలేదు. నీతో తీసుకురాకుండా బొంబాయిలో ఎందుకు వదిలేశావు?" అని.

చైనులు ఒక నవ్వు నవ్వి ఊరుకున్నాడు సమాధానంగా.

గౌరికి ఆ నవ్వు సంతృప్తి కలిగించలేదు. చైనులు భార్య ఎలాఉంటుందో, వారి సంసార జీవితం ఎంత ఆనందంగా ఉంటుందో తెలుసుకోవాలని ఆత్రుత పడింది.

"చెప్పడం యిష్టంలేదా" అని తిరిగి రెట్టించింది సమాధానంకోసం.

చైనులుకు సమాధాన మివ్వడం తప్పనిసరి అయింది.

"భార్యకోసం వెదకుకుంటూ ఈ ప్రాంతాలకు వచ్చాను."

"అదేమిటి" అంది గౌరి ఆ జవాబుకు అర్థం తెలియక.

"నాభార్య యీమధ్యనే పోయింది. రెండోపెళ్ళి చేసుకుందుకు ఏదైనా సంబంధం స్థిరపరుచుకుందామని యిలా బయలుదేరాను, వెంకన్న మామయ్య ఏవో సంబంధాలు వున్నాయి రమ్మంటే."

"అరరే. పాపం!...ఏమిటి జబ్బా" అని నొచ్చుకుంటూ గౌరి పరామర్శ మొదలెట్టింది.

"ఏ జబ్బాలేదు. ఒకరోజు కారు నడుపుకుంటూ మహిళా సంఘసభలకు కంగారుగా వెడుతోంది. ఆ కంగారులో ఎదురుగావచ్చే ఒక లారీ ఢీకొంది. నా కారు బ్రద్దలైంది. ఆమెకు గాయాలు బాగా తగిలాయి. ఆస్పత్రిలో చేర్చాను. తర్వాత చనిపోయింది." అన్నాడు మామూలు ధోరణిలో చైనులు.

చైనులు, భార్యమరణం గూర్చి చెపుతూంటే, దుఃఖమొచ్చినట్లు కూడ కనుపించలేదు. ఎవరో ఒక ఆడమనిషి చచ్చిపోయిన కథ చెప్పినట్లుంది ఆమెకు. అతనిలో విషాదమైనా లేనందుకు గౌరికి ఆశ్చర్యంకలిగింది.

"పాపం! చాలా తెలివైనపిల్ల అని విన్నాను" అందిగౌరి.

"ఆ తెలివితేటలే ఈ కొంప ముంచాయి. చదువుకున్నదికదా అని పెండ్లిచేసుకున్నా. ఎప్పుడూ సంసారం, పిల్లలగొడవ పట్టించుకునేది కాదు. అది ఉన్నా లేకపోయినా నాకు ఒకలాగే ఉండేది." అన్నాడు చైనులు.

గౌరి గ్రహించింది చైనులు జీవితంలో కూడా ఏదో తీరని అశాంతి ఉన్నదని.

"అందుకే యీసారి పల్లెటూరిపిల్లనెవరినైనా పెళ్ళిచేసుకుందామని యిలా బయలుదేరివచ్చాను" అన్నాడు చైనులు.

"నీకు యింత కష్టంవచ్చినట్లు మాకు తెలియనేలేదు" అంది గౌరి సానుభూతి చూపిస్తూ.

"నాకు కష్టాలు గట్టెక్కాయి దీనిమరణంతో" అన్నాడు నిట్టూరుస్తూ కటువుగా చైనులు. గౌరికి యింక ఏమనాలో తోచలేదు.

"పిల్లలా?" అంది గౌరి ప్రసంగం మారుస్తూ.

"ఒక ఆడపిల్ల, ఒక మగకుర్రాడు."

భోజనం ముగించి నిద్రకు ఉపక్రమించాడు చైనులు.

కాని నిద్రపట్టడం లేదు చైనులుకు. తాను ఏపనిమీద యీ ప్రాంతాలకు వచ్చాడో ఆపనిమీద ఆసక్తితగ్గిపోయింది. తనకంటే ముందు తన ఆప్తులు, ఆత్మీయులు ముష్టిఎత్తుకు బ్రతుకుతూంటే, తను రెండోపెళ్లికి ప్రయత్నాలుచేస్తూ సుఖపడడానికి యత్నించడం అదో విచిత్రమైన విషయంలా తోచింది. తాను రెండో పెళ్ళికి పూనుకోవడానికి కారణం స్త్రీ సౌఖ్యంకంటె యింట్లో పిల్లలకు ఒక ఆడ ఆసరా ఉంటుందని. స్త్రీ సౌఖ్యమే తన జీవితానందమైతే, బొంబాయిలో తన చుట్టూ కనిపించే పాశ్చాత్య నాగరిక సంఘంలో ఎన్నో విధాల స్త్రీ సౌఖ్యము పొందే అవకాశాలు తనకి ఉన్నాయి. కాని వాటిని తను ఎప్పుడు వినియోగించుకోలేదు. ఆనందమన్నది విలాసాలలో కాదు, సేవా త్యాగంలో ఉందని అతని విశ్వాసం. తన అమ్మమ్మ కుటుంబం దారిద్ర్యంతో బాధపడుతూంటే, తను మరొక స్త్రీని తన ఇంట్లోకి తెచ్చుకుని జీవితాంతం ఆర్థిక పోషణ యిస్తానని కంకణం కట్టుకోవడం ఆలోచించగా చాలా అనౌచిత్యమైన పనిగా కనిపించింది. అమ్మమ్మని, గౌరిని, ఆమె పిల్లవాణ్ణి బొంబాయి తీసుకుపోతే, తన ఇంట్లో పిల్లలకి గౌరి తల్లిలా అన్నీ చూస్తుంది; వారి దరిద్రబాధ తీరుతుంది. దీనికి గౌరి, అమ్మమ్మ ఏమంటారో! అంటూ ఏవేవో ఆలోచనలు చేసుకుంటూ నిద్రపోయాడు చైనులు.

ప్రొద్దున్న కాంతమ్మగారింట్లో బదులు తెచ్చిన సామగ్రితో కాఫీ తయారుచేసి యిచ్చింది గౌరి. చైనులు కాఫీ త్రాగుతున్నాడు. రాత్రి ఆలోచనలలో చాలా పరమార్థముందని తట్టింది చైనులుకు.

(54-వ పేజీ చూడండి)





సర్ జీవన్ శిలాజిత్ లేహ్యము

కడుపునొప్పి, మూత్రవ్యాది, వుబ్బసము, వాయువునుంచి కలుగునట్టి సర్వ వ్యాదులను నివారించును. విద్యార్థులు వృద్ధులు సేవించుటవలన జ్ఞాపకశక్తి దేహపుష్టికలుగును. స్త్రీలకు కలుగునటువంటి సర్వ వ్యాదులను నివారించును.

44 దినములకు రు 5-4-0 22 దినములకు రు 3-4-0. (పోస్టేజి ఉచితము.)

నీలగిరి డిపో, 151, వియ్యంపేటచౌక్ - బెంగుళూరు సిటీ.

అప్పటమైన నీలగిరి తైలము దొరకును.

# బ్రతుకుల పతనం

(11-వ పేజీ తరువాయి)

"గౌరీ! అమ్మమ్మని, నిన్ను బొంబాయి తీసుకు వెళ్ళాలనిఉంది. అక్కడ నాతో ఉందురు కాని మీ రిలా ముష్టిఎత్తుకు బ్రతకడం నా కిష్టం లేదు." అన్నాడు శైనులు కాఫీ కప్పు ఖాళీచేసి.

శైనులు మాట వినగానే గౌరికి ఆనందంతో ఒళ్ళు పులకరించింది. అటువంటి ఆదరణకు కృతజ్ఞతా సూచకంగా ఏమనాలో గౌరికి అర్థంకాలేదు.

"అంతకన్నానా! నీ మేలు మరిచి పోలేం శైనులూ." అంది ఆనందాశ్రువులు రాలుస్తూ.

"అయితే అమ్మమ్మతోకూడ చెప్పనా ఉద్దేశ్యం. రేపే బయలుదేరి బొంబాయి వెడదాము." అన్నాడు శైనులు.

"నీపెళ్ళి..." అంది గౌరి నసుగుతో.

"పెళ్ళి సంగతి మానుకున్నాను గౌరీ!" అన్నాడు శైనులు. గౌరికి ఆశ్చర్యంవేసింది.

"మానుకోడం ఎందుకు?"

"యింకా యీ సంసార తాపత్రయం ఎందుకు ?"

శైనులు ఎదురు ప్రశ్నకు గౌరి దగ్గర సమాధానం దొరకలేదు. కాని శైనులు ఎప్పుడో ఒకప్పుడు ఎల్లాగా తిరిగి పెండ్లి చేసుకుంటాడు అని సమాధానపరుచుకుంది. శైనులు ఉద్దేశ్యం తల్లికి తెలిపింది.

గవరమ్మగారి ముఖం కొండంతయింది. శైనులుకు తమ మీద అంత అభిమానం ఉందనుకోలేదు. పెద్దవాళ్లు అవుతున్న కొలదీ అందరికీ అభిమానాలు, బాంధవ్య ప్రేమలు క్షీణించడమే ఆవిడ తన జీవితంలో ఎక్కువగా చూచిన అనుభవం. గబగబా అంగలువేసుకుంటూ శైనులు దగ్గరకు వచ్చి చేతులు పట్టుకుని, "శైనులు! నువ్వింత మంచి వాడవా నాయనా! నా బ్రతుకు యిలా అధ్వాన్నమవబట్టి మీకందరికీ కష్టంకలిగిస్తున్నాను. పదిమందికి పెట్టడమే ఎరుగుదునుకాని, ఒకళ్ళని అడగడం యిలా నా జీవితంలో జరుగుతుందనకోలేదు. నా బ్రతుకు యీ ఆఖరిరోజుల్లో ఎల్లావెళ్ళినా ఫరవాలేదు కాని, గౌరిని చూస్తుంటే గుండె బ్రద్దలవుతుంది. నాయనా" అంటూ చత్వారం పువ్వులు పూసిన కంట్లోంచి వేడికన్నీళ్ళు కారుస్తూ ఏడ్చింది గవరమ్మగారు.

తల్లిబాధ గౌరికి తగిలి ఆమెకూడ కన్నీరు పెట్టుకుంది. అమ్మమ్మ, తల్లి ఏడుస్తూంటే వేణు దిగాలుపడి పాలిపోయిన ముఖంతో నుంచున్నాడు. శైనులు వేణుని చేరదీసి ఒళ్ళో కూర్చోబెట్టుకున్నాడు.

"ఇంక మీకేమీ ఫరవాలేదు అమ్మమ్మా" అన్నాడు గట్టిగా శైనులు. గవరమ్మగారికి బాగా ఆ మాట వినిపించి ఆనందం పట్టలేక వెర్రినవ్వు నవ్వుతూ అతని చేతులు విడిచి ఒళ్ళు నిమిరింది.

పల్లమ్మగారి మనుమడు శైనులు వచ్చాడని గవరమ్మగారిని, గౌరిని, బొంబాయి తీసుకువెడతాడని ఆ వూరంతా వ్యాపించిపోయింది. పోనీలే! ఆఖరిరోజుల్లో ఆ ముసలమ్మ సుఖపడుతుందనుకున్నారు కొందరు.

గౌరి కాంతమ్మగారికి చెప్పింది, శైనులు వాళ్లని బొంబాయి తీసుకువెడుతున్నట్లు. కాంతమ్మగారికి అసూయతో కళ్ళు పచ్చబడ్డాయి. ఆవిడకు నలభై సంవత్సరాలు వచ్చినా ఆ చుట్టుప్రక్కల గ్రామాలు దాటి బయటికి వెళ్ళిన పాపాన పోలేదు. బొంబాయివంటి మహానగరానికి గౌరి వెడుతూంది అనేటప్పటికి తన స్వంత సంపద ఏదో దోచుకుపోతున్నట్లనిపించింది కాంతమ్మగారికి.

గవరమ్మగారి ఆస్తిలో చాలాభాగం కాంతమ్మ తన వశం చేసుకుంది. గవరమ్మగారింట్లో చిన్నప్పటినుంచి మగ ఆసరా లేని లోపం చూసి, తన భర్తను పురికొల్పి, ఆవిడ ఇంట్లో అన్ని పనులకు అజమాయిషీ చేయించేది. గౌరి పెళ్ళిలోను, కోడలి దావా విషయాలలోను, గవరమ్మగారి అల్లుడి ద్వారా పేకాటలోను, ఆవిడకొడుకు చదువులకు మనియార్డర్లు పంపడంలోను, కాంతమ్మగారి భర్త ఎప్పటికప్పుడు వీలైనంత సొమ్ము చేజిక్కించుకున్నాడు. కాంతమ్మగారు, ఆవిడ భర్త చెప్పే తియ్యటి కబుర్లన్నీ గవరమ్మగారు నమ్మేది. అలా చేజిక్కిన డబ్బుతోనే కాంతమ్మగారు, గవరమ్మగారిల్లు కొన్నదంటే అతిశయోక్తి కాదు.

తన తెలివితేటలు ఉపయోగించి గౌరి బొంబాయి ప్రయాణానికి విఘాతం కలిగించాలని నిశ్చయించుకుంది, కాంతమ్మగారు. ముసలిభర్తను మూల కూర్చోబెట్టి, సవితి కొడుకుతో సరసలాడడం నేర్చిన కాంతమ్మగారికి యిట్టే ఒక ఆలోచన తట్టింది.

శైనులు మర్నాటి బొంబాయి ప్రయాణానికి సన్నాహాలుచేసి, సాయంత్రము యథాప్రకారము చెరువుగట్టుకు షికారు వెళ్ళాడు. మీసాలసుబ్బానాయుడు "ఏరోయి శైనులు! గౌరిని బొంబాయి తీసుకు వెడుతున్నావుట కదూ! అంటూ వెటకారంగా నవ్వాడు. ఆడంగి నారాయణ "గౌరి చాలా అందమైన మనిషిలే. ఆవిడ మొగుడు లేచిపోయినందుకు చిక్కి సగమై బాధపడుతోంది. నీతో బొంబాయిలో ఉంటే మునుపటి అందం మళ్ళీ వస్తుందిలే" అంటూ హేళనచేశాడు.

చెరువుగట్టునీళ్ళకు కొత్త కొత్త అమ్మలక్కలు వచ్చారు.

"పల్లమ్మగారి మనుమడువచ్చాడే. గవరమ్మగారిని గౌరిని బొంబాయి తీసుకువెడుతున్నాడట."

"అల్లాగుటే, ఎంత అదృష్టం!"

"శైనులుకు పెళ్లాం పోయిందిట. పెళ్లాం పోయిన శైనులుకు, మొగుడు లేని గౌరికి సరిపోయిందిలే."

"అదేమిటే అలా అంటున్నావు. శైను


## అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రంలో అధికంగా చక్కెరపోవుట అతిమూత్రవ్యాధిఅంటారు (Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇన్జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్జెక్షన్ల గుణము వున్నంతకాలం మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రం బయలు వెడలటము. దురద మొదలైనవి. ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రంలో చక్కెర తగ్గించి అత్యధికమూత్రం గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది. దీనికి పత్యం లేదు. ఇన్జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

40 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రిసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P. W

లకు వీళ్లంటే అభిమానం ఎక్కువటగా. బంధువులు కష్టపడుతున్నారని తీసుకు వెడుతూండవచ్చు."

"అది కాదే. కాంతమ్మ చెప్పిందిలే. రెండురోజులైనా వచ్చాడో లేదో ఆ శైనులు, గౌరితో వెకవెకలు, పకపకలు!" అంటూ ముసిముసి నవ్వులు నవ్వుతూ అమ్మలక్కలు మాటలు చెవుల్లో గింగురు మంటున్నాయి. అతని గుండెల్లో అగ్నిగోళాలు పగిలినంత బాధపడ్డాడు.

రాత్రి భోంచేసి, వ్యాకుల మనసుతో భీమన్న తాత దగ్గరకు వెళ్ళాడు శైనులు సలహాకోసం. భీమన్న తాత అరుగుమీద వేసిన మంచంపై పడుకుని రామనామం జపించుకొంటున్నాడు.

"భీమన్న తాతా" అని పల్కరించాడు శైనులు.

"రావోయి, శైనులు. ఒక పట్టు ముక్కుపొడుం కావాలా?" అన్నాడు తాత హాస్యంగా.

"వద్దు. మీదగ్గరకు ఒక సలహాకోసం వచ్చాను." అన్నాడు శైనులు దిగాలు మొగంతో.

తాత ముఖం గంభీరమయింది "నాకంతా తెలుసు శైనులు" అన్నాడు.

"ఏంచెయ్యను తాతా యీ పరిస్థితుల్లో"

"సత్ప్రవర్తనులపై అపవాదులు మోపి సంతోషించడం సంఘం సరదా. మన బ్రతుకులపై తీర్పు చెప్పేది సంఘం కాదు. మన జీవితంలోని మంచిచెడ్డలు పరీక్షించే పరమాత్మ ఒకడున్నాడు. మానవ జీవిత సాఫల్యం పరమాత్మ సాన్నిధ్యం" అన్నాడు భీమన్న తాత ప్రశాంతవదనంతో.

శైనులుకు ఏదో కొత్తశక్తి ఉద్భవించినట్లయింది ఆమాటలు వింటూంటే.

"నా కూతురు లేచిపోయింది. రంభ ముండ తండ్రికి యీ రాంగజపం ఏమిటి అంటుంది సంఘం నారామజపం చూసి... దానికి నేనేమన్నా?" అన్నాడు తాత విచారంగా.

శైనులు ఆశ్చర్యపోయాడు, తాత కూతురు దుర్గ లేచిపోయిందనేటప్పటికి.

"ఒకరి లోపాలు సన్నిహితులమీద మోపి, వారి జీవితాలు నాశనం చేయ నెంచడం సంఘం పరిపాటి. కాని ఎవరి పూర్వజన్మకర్మప్రకారం వారి జీవితం నడుస్తుంది. దానికి మనమేం చేయలేము. గుండెధైర్యంతో మనకు మంచిదిగా తోచినపని మనం చేయడం ఉత్తమం" అంటూ భీమన్న తాత తాను చెప్పవలసినది ఆఖరైనట్లుగా ముగించాడు.

"అవును తాతా అపవాదులు ఎదుర్కొడానికి గుండెధైర్యం అవసరం. సత్యం ఎప్పటికైనా బయటపడుతుంది." అన్నాడు శైనులు. అదే నిశ్చయించాడు.

మర్నాడు ప్రొద్దున్న జట్కా బండి పేకేటి వారింటిముందు ఆగింది. గవరమ్మగారు, గౌరి, వేణు బండి ఎక్కారు కాంతమ్మగారివద్ద సెలవుతీసుకుని. శైనులు ఎక్కగానే బండి టకటక నడిచింది. ఇరుగు పొరుగు అమ్మలక్కలు ఇళ్లలోంచి తొంగి చూశారు వాళ్ళు వెడుతూంటే. బండి కదలిపోయాక కాంతమ్మగారు కళ్ళుచిల్లులు పడేటట్లు ఏడ్చింది.

బండి బజారులో ఆగింది. తాను పెళ్ళి మానుకున్నానని, సంబంధాలు చూడడము మానేయమని, గవరమ్మగారి కుటుంబాన్ని పరస్పర సహాయంకోసం బొంబాయి తీసుకు వెడుతున్నానని, వెంకన్నగారికి వ్రాసిన ఉత్తరం బజారుదగ్గర పోస్టులో వేశాడు శైనులు.

బస్సు కదిలింది. గౌరి ఆనందంతో కలకల లాడింది. వేణు బస్సు వేగంలో వచ్చే పిల్లగాలి అనుభవిస్తూ ఉషారుగా యీల వేశాడు. గవరమ్మగారు తృప్తి నవ్వులు నవ్వింది.

చుట్టూ ప్రకృతి పరిసరాలు బస్సు వేగంలో వెనక్కు పరుగెత్తుతున్నాయి. ఆ గ్రామం ప్రకృతిలో నవ్యనూతన సౌందర్యం కనిపించింది శైనులుకు. కాని పదిహేను సంవత్సరాల క్రిందటికి నేటికి ఆ గ్రామంలోని మానవ నైజం మాత్రం అధోగతికి పోతున్నట్టు స్ఫురించింది శైనులుకు.

★


## రత్నపురుషవేషం

సువర్ణము, క్యాల్షియములు కలిపి తయారుచేయబడినది. శుక్లనష్టము, గుండెదడ, నరముల బలహీనము అతిమూత్రము మొ॥ పెక్కు వ్యాధులను హరించును. బలమును, కాంతిని, ధాతుపుష్టిని, యిచ్చును అనేక యోగ్యతా పత్రాలు కలవు. ధర రు. 3-12-0 వి. పి. ఖ. 14.

ఇండియన్ మెడిసన్ హౌస్,
లక్ష్మీటాకీసు రోడ్డు - విజయవాడ-2.

## కళాశాస్త్రము

ఇది ప్రాచీన అసలు కొక్కోక గ్రంథము. తెలుగుభాషలో స్త్రీపురుషరహస్యములు ఫోటోలతో పోస్టుఖర్చులతోసహా రు. 1/- నేడే రు. 1/- మనియార్డరుద్వారా పంపండి. వి.పి.లేదు. రాయల్ ఫోటో కంపెనీ. 27. వీధు, జి. టి. మద్రాసు.


## ★ శరద్రాత్రులలో యదార్థదృశ్యాలు ★

(12-వ పేజీ తరువాయి)

"అక్కాయ్ పౌడర్ డబ్బా తెమ్మం" దన్నాడు. మా బావమరది.

'దిస్ ఈజ్ బేస్ ఇన్ గ్రాటిట్యూడ్' ...అన్న గిరీశంగారి పల్కులు గుర్తు కొచ్చాయ్!

కాపరం పెట్టేశాను.

మా ఆవిడ పేరు నాకు నచ్చలేదు. ఓ అనుకోడానికయితేనేం, నలుగురితో చెప్పుకోడానికయితేనేం......పిలవడానికయితేనేం...'కాంతం' అనే పేరు చూడండి. ఎంతమోజుగా వుందో! అలా గుండాలి.

నా 'మోడన్ మువ్ చేశాను'—

"అదేమిటండీ 'కాంతం' - 'గీతం' నూ. చక్కగా మావాళ్ళు పెట్టిన పేరుండీగా" అంది.

ప్రతీదానికి గొడవ తెచ్చుకోవడం నాకిష్టంలేదు. ఏమయితేనేం! నా తీర్మానం వీగిపోయింది.

* * *

ఇరవైరోజూ తారీఖురాకుండానే జీతం డబ్బులు హుళక్కవుతున్నాయ్! ఇంటికి రాక!

ఓ రెండు సెలలు పంపారు కొత్తకాపురమని.....తర్వాత (వాళ్ళకి మాత్రం ఎక్కడినుంచి వస్తాయ్?)...మానేశారు.

బియ్యం, కాఫీపౌడరు, పంచదారా - ల బాధలు నానాటికి అధికమవసాగాయ్! మరి 'యదార్థదృశ్యాల్లో' రావుగారు ఇవేమీ రాయలేదే? బహుశా 'ప్రీవార్' డేస్ (కొరియన్ వార్) అని సముదాయించుకొన్నా! ఆయన గదిలో ఎల్లప్పుడూ! చంద్రుడు హాజరు!! మాగదిలో చంద్రకిరణాలమాట దేవుడెరుగు; సూర్యకిరణాలు కూడా రావాయె? దీనికితోడు దోమల బాధ.

పోనీ ఆయనన్నట్టు మల్లెపూలేనా కొనుక్కొని' వాసనలు చూసి మురిసిపోదామా అంటే......మా ఊళ్ళో మల్లెపువ్వులే లేవు! విద్యాన్‌గార్నడిగితే... "ఇప్పుడేం మల్లెపూలోయ్! ఎండాకాలంలో కాని..." అన్నారు.

* * *

ఐనా ప్రతీదానికీ 'రావు' గారి మీదపడి